దరఖాస్తు చేసుకోవాలి

కమాన్‌చౌరస్తా, జనవరి 23 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు తత్కాల్ ప్రాతిపదికన ఈ నెల 25 నుంచి 27 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రావు, ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు 27వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

అపరాధ రుసుంతో ఫీజు చెల్లించాలి

ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అపరాధ రుసంతో పరీక్ష ఫీజు చెల్లించాలని పరీక్షల జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రూ.25తో ఈ నెల 29వ తేదీ వరకు, రూ.50తో ఫిబ్రవరి 3వ తేదీ వరకు, రూ.500తో ఫిబ్రవరి 6వ తేదీ వరకు చెల్లించవచ్చని సూచించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా గడ్డం స్నేహలత, W/o. నగుమారి శ్రీనివాస్, R/o. వినాయకనగర్, కరీంనగర్ గారు కరీంనగర్ టౌన్‌లోని కట్టరాంపూర్‌లో సర్వే నెం 878, ప్లాటు నెం 2 యొక్క భాగము, విస్తీర్ణం 206.45 చ.గ.లలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిని 1) దాసారం సంపత్, S/o. సాయిలు, R/o. కట్టరాంపూర్, కరీంనగర్, 2) పైడిపల్లి కుమారస్వామి, S/o. శంకరయ్య, R/o. కనగర్తి, ఓదెల మం||, పెద్దపల్లి జిల్లా గారల నుండి ఖరీదు చేయుటకు ఒప్పందం చేసుకొని లోను నిమిత్తము CANARA BANK, మంకమ్మతోట బ్రాంచ్, కరీంనగర్ గారిని సంప్రదించినారు. లోగడ అమ్మకందారులు ఇట్టి ఇంటి ప్లాటును క్యాతం కమలాకర్, S/o. మొండయ్య, R/o. విద్యానగర్, బల్లారి గారి నుండి రిజిష్టర్ సేల్ డీడ్ నెం. 3713/2024 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు మార్టగేజ్ డీడ్ నెం. 15847/2006, రిలీజ్ డీడ్ నెం. 3302/2008 గలవి పోయినవని అమ్మకందారులు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజులపై లేదా పై ప్రాపర్టీపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) లోపే క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో కెనరా బ్యాంక్, మంకమ్మతోట బ్రాంచ్ కరీంనగర్ గారు ప్రానీదుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. **సెల్: 9666077777, 9141499999.**

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT SIRCILLA
O.S. No. 21 of 2019

Between:-
Salla Jaya ...Plaintiff
And
Milukuri Laxmi and others ...Defendants

To,
D9. Pasham Raju, S/o Hari Reddy, Age: 42 Yrs, Occ: Agriculture, R/o. H.No. 3-90, Vill: Obulapuram, Mdl: Ellanthakunta, District: Rajanna Sircilla.

Whereas the above named plaintiff filed the above referred O.S. No. 21 of 2019 for suit for Partition and the above referred suit is posted to 27-01-2025 for your appearance before this Hon'ble court.

Take notice that, the above suit is posted on: 27-01-2025 at 10.30 A.M, for your appearance in person or through duly authorized Counsel, before this Hon'ble Court, failing which the matter would be adjudged in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/- **V. MARUTHI,** ADVOCATE
Sircilla, Cell: 9959245898

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327009-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

కరీంనగర్ రూరల్: చెర్లభూత్కూర్‌లో గ్రామ ప్రజాపాలనలో అధికారులను నిలదీస్తున్న గ్రామ ప్రజలు

మానకొండూర్ రూరల్: జగ్గయ్యపల్లిలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్తులు

గంగాధర : గట్టుబూత్కూర్ గ్రామసభలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

గ్రామ సభల్లో గరంగరం

- పథకాలకు లబ్ధిదారుల ఎంపికపై విమర్శలు
- పలుచోట్ల అధికారులను నిలదీసిన అధికారులు

రాష్ట్రం ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గురువారం జిల్లాలో పలుచోట్ల నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు గరంగరంగా సాగాయి. జాబితాల్లో అనర్హుల పేర్లు రావడం.. అర్హులను విస్మరించడంపై పలుచోట్ల గ్రామస్తులు అధికారులను నిలదీశారు. వారు సర్దిచెప్పి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించగా, బారులు తీరారు.

ఇల్లందకుంట: మర్రివాణిపల్లిలో మండలప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావును నిలదీస్తున్న లబ్ధిదారుడు బైరి సంపత్

కరీంనగర్ రూరల్, జనవరి 23 : కరీంనగర్ మండలంలోని చెర్లభూత్కూర్ గ్రామ సభ రసాభాసగా మారింది. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కరీంనగర్ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ గార్డ్ పోలీసు బందోబస్తు మధ్య గ్రామ సభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే తప్పుల తడకగా ఉందని, భూములు, భవనాలు ఉన్నవారి పేర్లు ఉన్నాయని అధికారులను నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో గ్రామ సభలు నిర్వహించడం లేదని కరీంనగర్ సింగిల్ విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. గ్రామ సభలో ప్రజలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితా చదివి వినిపించడం లేదన్నారు. పోలీసుల బందోబస్తు మధ్య గ్రామ సభలు జరుగుతున్నాయని మాజీ వార్డు సభ్యుడు ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. బోగస్ గ్రామ సభలు నిర్వహించి ప్రజలను మభ్యపెడుతున్నారని కూర శ్యాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వానికి అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే ఆలోచన లేదని మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్ అధికారులను నిలదీశారు. ఎలబోతారంలో రేషన్ కార్డులపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇరుకుల్లలో గ్రామ సభలో ప్రజాపాలనలో దరఖాస్తుకున్న వారి పేర్లు చదివి వినిపించారని, సర్వేలో ఎంపిక చేసిన వారి లిస్టు చదవలేదని ఆందోళన చేశారు.

మానకొండూర్ రూరల్, జనవరి 23: మానకొండూర్ మండలం జగ్గయ్యపల్లిలో అర్హులైన లబ్ధిదారుల పేర్లు లేవనీ, అనర్హులకు లిస్టులో పేర్లు నమోదు చేశారనీ, ఎంపీవో కిరణ్ కుమార్‌తోపాటు అధికారులను నిలదీశారు. అర్హులైన వారి పేర్లను మళ్లీ సర్వే చేస్తామనడంతో గొడవ సద్దుమణిగింది.

చిగురుమామిడి, జనవరి 23: మండలంలోని బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, ఓగులాపూర్, గునుకుల పల్లె గ్రామ సభలో అర్హుల పేర్లు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఓగులాపూర్ గ్రామంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డికి మాజీ ఉపసర్పంచ్, రైతు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. అనర్హులను ఎంపిక చేసి గ్రామసభలను నిర్వహించడం సరి కాదన్నారు.

తిమ్మాపూర్ రూరల్, జనవరి 23: మహాత్మా నగర్, పోరండ్ల, తిమ్మాపూర్,గొల్లపల్లి,లక్ష్మీదేవిపల్లి, బాలయ్యపల్లి,మక్తపల్లి గ్రామాల్లో జాబితా ఎంపికలో అవకతవకలు జరిగాయని అధికారులను గ్రామస్తులు నిలదీశారు.

గన్నేరువరం, జనవరి 23: జంగపల్లి, సాంబయ్యపల్లి గ్రామాల్లో జాబితాలో అర్హుల పేర్లు లేవంటూ గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

హుజూరాబాద్, జనవరి 23 :కాట్రపల్లి, ధర్మరాజుపల్లి, చిన్నపాపయ్యపల్లి గ్రామాల్లో అధికారులను నిలదీశారు. రేషన్ కార్డులో తమ పేరు లేదని మండిపడ్డారు.

గంగాధర, జనవరి 23: గట్టుభూత్కూర్, రంగరావుపల్లి, తాడిజెర్రి, నాగిరెడ్డిపూర్, వెంకంపల్లి, లక్ష్మీదేవిపల్లి, మల్లాపూర్, చిన్నాచంపల్లి గ్రామ సభలు రసాభాసగా మారాయి. ఎకరాల కొద్ది భూమి ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితాలో పేర్లు వచ్చాయని, ఇంచు భూమి కూడా లేని నిరుపేదల పేర్లు జాబితాలో కనిపించకుండా పోయాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభలో ప్రశ్నించిన వారిని పోలీసులు సభ నుంచి పక్కకు తీసుకువెళ్లారు.

ఇల్లందకుంట, జనవరి 23 : గడ్డివాణిపల్లి, శ్రీరాంలపల్లి, మర్రివాణిపల్లి గ్రామాల్లో అధికారులు నాలుగు సంక్షేమ పథకాల పేర్లు చదివి వినిపించగా, ఎంపికలో అనర్హులైన వారి పేర్లు రావడంతో అధికారులను నిలదీశారు. మర్రివాణిల్లిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎంపికలో పూర్తిగా అన్యాయం జరిగిందటూ మహిళలు గొడవకు దిగారు.

సైదాపూర్, జనవరి 23 : మండలంలోని గొల్లగూడెం, సర్వాయిపేట, వెన్నంపల్లి, గెర్రెపల్లి, ఎక్లాస్‌పూర్, లస్మన్నపల్లి, వెన్కేపల్లి, సోమారంగ్రామాల్లో అర్హుల జాబితాపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల సర్వే ఎలా చేశారని ప్రశ్నించారు.

జాబితాలో ఉన్న వారందరికీ పథకాలు ఇవ్వాలి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

చల్లూరు గ్రామసభలో ప్రజల సమస్యలపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, జనవరి 23: గ్రామసభలో అధికారులు చదివి వినిపించిన జాబితాలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలివ్వాలని, లేని యెడల ప్రజల పక్షాన పోరాటం చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మండలంలోని చల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే హాజరవుతున్నారని తెలిసి సుమారు 150 మంది పోలీసు బలగాలు మోహరించాయి. గ్రామంలో పోలీసులు మోహరించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అధికారులు నాలుగు సంక్షేమ పథకాలపై అర్హుల జాబితాను సభాముఖంగా చదివి వినిపించారు. దీంతో గ్రామస్తులు సంక్షేమ పథకాల జాబితా తయారీలో అవకతవకలు జరిగాయని అధికారులతో వాగ్వాదానికి దిగారు. కొంతసేపు గ్రామసభలో గందరగోళం నెలకొనగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రజల మధ్యలో నిలబడి అధికారులతో ప్రభుత్వానికి సమస్యలను వివరించారు. గ్రామ సభల పేరుతో కాలయాపన చేస్తుందని నియోజకవర్గంలోని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయాలని, లేనియెడల రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పోరాటం తప్పదని పేర్కొన్నారు. ఇక్కడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల-సాదవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొట్లాడి నిధులు సాధించుకుందాం

- అందరం కలిసి కరీంనగర్‌ను అభివృద్ధి చేద్దాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, జనవరి 23 : రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కోసం అడుగుదామని, అవసరమైతే కొట్లాడి అయినా నిధులు సాధించుకుందామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనని, తర్వాత జెండాలు, అజెండాలను పక్కన పెట్టి కరీంనగర్ జిల్లా అభివృద్ధే ధ్యేయంగా అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. స్మార్ట్‌సిటీలో భాగంగా కరీంనగర్‌లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి గురువారం ప్రారంభించారు. ముందుగా నగరంలోని మంకమ్మతోటలోని రాజీవ్‌పార్కు, అనంతరం పద్మనగర్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ప్రధాన దవాఖాన వెనుక నిర్మించిన వీధివ్యాపారుల షెటర్స్, శాతవాహన యూనివర్సిటీ వద్ద నిర్మించిన షెటర్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో అనేక అభివృద్ధి పనులు సాగాయన్నారు. వరంగల్‌కు దీటుగా కరీంనగర్ అభివృద్ధి చెందుతుందని, దీని కోసం కేంద్రం నుంచి తప్పకుండా నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.నగరంలో స్మార్ట్‌సిటీ కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు శుక్రవారం కరీంనగర్‌కు కేంద్ర మంత్రి పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వస్తున్నారని తెలిపారు.

కేంద్రం నుంచి నిధులు తేవాలి : ఎమ్మెల్యే గంగుల కమలాకర్

నగరాభివృద్ధి కోసం అనేక నిధులు తీసుకువచ్చి ఎన్నో పనులు చేపట్టామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. తాము చేపట్టిన అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని కేంద్రమంత్రి సంజయ్‌ను కోరారు. 75 ఏళ్లల్లో నగరంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, మున్సిపాలిటీల్లో సరిగా నిధులు లేక మట్టి రోడ్లే దర్శనం ఇచ్చేవన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులుతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి స్మార్ట్‌సిటీ నిధులు రావడంతో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి సాధించామని తెలిపారు. ఈ నిధులతో నగరం రాష్ట్రంలో గొప్పగా మారిందన్నారు. నగరంలో చేపట్టిన మానేరు రివర్ ఫ్రంట్ పూర్తి చేయించేందుకు కేంద్ర మంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని అందరికీ ఉపయోగపడే విధంగా రూ.16.50 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్‌ను చేపట్టామని పేర్కొన్నారు. నగరంలో నలువైపుల పలు చోట్ల ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌ల ఏర్పాటు చేసుకోవాలన్న పనులు ప్రారంభించామని, వాటిని పూర్తి చేయాల్సినా బాధ్యత ఉందన్నారు. కార్యక్రమాల్లో నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, కార్పొరేటర్లు దిండిగాల మహేశ్, బోనాల శ్రీకాంత్, సరిళ్ల ప్రసాద్, కొలగాని శ్రీనివాస్, కచ్చు రవి, సరిత, వాల రమణరావు, జంగిలి సాగర్, నాయకులు తుల బాలయ్య, అశోక్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

పారమితలో అవార్డు ప్రదానోత్సవం

అవార్డులు అందజేస్తున్న ప్రసాద రావు

కమాన్‌చౌరస్తా, జనవరి 23 : జిల్లా కేంద్రంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్ అవార్డు బహుమతి ప్రదానోత్సవం గురువారం నిర్వహించారు. కరీంనగర్, వరంగల్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలలోని వివిధ పాఠశాలల నుంచి దాదాపు వెయ్యికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహుమతులు విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు చేతుల మీదుగా అందజేశారు. ఇక్కడ పాఠశాల డైరెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

సాయిచరణ్‌ను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

గంగాధర, జనవరి 23 : ఈ నెల 18 నుండి 20 వరకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ హ్యాండ్‌బాల్ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు గోల్డ్‌మెడల్ సాధించింది. కాగా గంగాధర వివేకానంద పాఠశాల విద్యార్థి సాయిచరణ కరీంనగర్ జట్టు తరపున పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించాడు. విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ పర్లం లక్ష్మారెడ్డి, డైరెక్టర్ గుడి అనంతరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావు, ఉషారాణి, అధ్యాపకులు అభినందించారు.

కరాటే మాస్టర్ రాజుకు ఘనసన్మానం

రాజుకు జ్ఞాపికను అందించి శాలువాతో సత్కరిస్తున్న జపాన్ కరాటే మాస్టర్లు

రామడుగు, చొప్పదండి, జనవరి 23 : చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన జపాన్ కరాటే అసోసియేషన్(జెకెఏ) అంతర్జాయ బ్లాక్‌బెల్ట్ డిప్లొమా హోల్డర్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా ప్రధాన శిక్షకుడు సుంకె రాజును జపాన్ కరాటే అసోసియేషన్(జెకెఏ) ఆఫ్ ఇండియా 50 సంవత్సరాల ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే క్యాంపు, టోర్నమెంట్ 2025లో జపాన్ కరాటే మాస్టర్లు హిరోషి, హిమురా, తనియామ, హిరయామలు జ్ఞాపికను అందించి శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ దయానంద్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ సాహిత్యానికి జాతీయ స్థాయిలో పేరు

- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న బండి సంజయ్, తదితతరులు

కమాన్‌చౌరస్తా, జనవరి 23 : కరీంనగర్ అంటే సాహిత్యం, సంస్కృతికి కేంద్ర బిందువని, జాతీయ స్థాయిలో కరీంనగర్ సాహిత్యం మంచి పేరు సంపాదించుకుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో గురువారం ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల సెమినార్ హాలులో డాక్టర్ గండ్ర లక్ష్మణరావు రచించిన 'రామాయణ కల్పవృక్షం-లోకానుశీలనం', డాక్టర్ మండలోజు నర్సింహాస్వామి రచించిన 'డాక్టర్ వెల్చాల కొండల్ రావు జీవితం-వాఙ్మయ సేవ', ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ రచించిన పల్లె పరిమళాలు అనే పుస్తకాన్ని డాక్టర్ పి.దినకర్ 'ప్రాగ్రన్స్ ఆఫ్ లైఫ్' పేరిట అనువందించిన ఇంగ్లిష్ అనువాద పుస్తకాలను బండి సంజయ్ ఆవిష్కరించారు. ధర్మం ఆధారంగా రచనలు, కవిత్వాలు రాయాలని కోరారు. కార్యక్రమానికి డాక్టర్ కల్వకుంట రామకృష్ణ సభాధ్యక్షత వహించగా, డాక్టర్ వెలిచాల కొండలరావు, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, ఆచార్య అనుమాండ్ల భూమయ్య, డాక్టర్ అంపశయ్య నవీన్, కట్టా వేణు, గాజుల రవీందర్, డాక్టర్ కె.సురేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి దినకర్, డాక్టర్ మండలోజు నర్సింహస్వామి, బూర్ల చంద్రశేఖర్, డాక్టర్ బూర్ల వేంకటేశ్వర్లు, డాక్టర్ డి ప్రకాశ్, కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు కేంద్ర మంత్రి కట్టర్ పర్యటన

కార్పొరేషన్/ విద్యానగర్, జనవరి 23 : కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యు త్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్‌లాల్ కట్టర్ రేపు కరీంనగర్ కు రానున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులతో కలిసి నగరంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. బైపాస్ రోడ్డులోని డంప్ యార్డ్‌ను సందర్శించిన అనంతరం హైదరాబాద్ వెళ్తారు. కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈ మేరకు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులతో కలిసి స్పోర్ట్స్ కాంప్లెక్స్, మల్టీపర్పస్ పార్క్, హౌసింగ్ బోర్డు కాలనీ వాటర్ ట్యాంక్ పరిసరాలు, కుమార్ వాడి పాఠశాలలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఇటు మేయర్ సునీల్‌రావు గురువారం రాత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

పీఆర్ ఈఈ కుటుంబానికి పరామర్శ

విద్యానగర్, జనవరి 23 : పంచాయతీ రాజ్ ఈఈ చంద్రశేఖర్ గుండెపోటుతో అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ హాస్పిటల్‌కు వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మున్సిపల్ సాధారణ సమావేశం

చొప్పదండి, జనవరి 23 : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన, కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణంలోని ప్రతి వార్డులో రూ.3 లక్షలతో పలు అభివృద్ధి పనులు, సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, మంచినీటి పైపులైన్ నిర్మాణం, లీకేజీలను అరికట్టడం, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, తదితర పనులు చేపట్టేందుకు అవసరమయ్యే నిధులను 15వ ఆర్థిక సంఘం, మున్సిపల్ సాధారణ నిధుల నుంచి వెచ్చించేందుకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు.

అర్హులందరికీ ఇండ్లు

శంకరపట్నం, జనవరి 23 : అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాజాపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభకు హాజరై మాట్లాడారు. మెట్‌పల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్మించిన పట్టర్ మాల్‌ను ప్రారంభించారు. అనంతరం కొత్తగట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన గిడ్డంగిని ప్రారంభించారు. అయితే ఎమ్మెల్యే సభలో మాట్లాడి వెళ్లిన అనంతరం అన్ని అర్హతలు ఉన్నా జాబితాల్లో తమ పేర్లు లేవని పలువురు అధికారులను చుట్టుముట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఏడీఏ శ్రీధర్, అధికారులు పాల్గొన్నారు.

నూతన నియామకం

చొప్పదండి, జనవరి 23: మండల వస్త్రోత్పత్తి సంఘం నూతన కార్యవర్గాన్ని పట్టణంలోని మార్కండేయ దేవస్థానంలో సంఘం గౌరవ అధ్యక్షుల ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇప్పనపల్లి రాజేశం ఉపాధ్యక్షులుగా మెరుగు ఓదెలు, ఎలిగేటి శ్రీనివాస్ ఎలిగేటి గంగరాజు, ప్రధానకార్యదర్శిగా ఎనగందుల మల్లేశం, కోశాధికారిగా కట్ల నాగరాజు, సహాయ కార్యదర్శులుగా అనుమండ్ల లక్ష్మీరాజం, కట్ల మల్లేశం, చెట్టిపల్లి రాజు, కొమురెల్లి, రెంణికుంట రాజయ్య, గౌరవాధ్యక్షుడిగా మునీందర్, కార్యవర్గ సభ్యులుగా కృష్ణహరి, దేవసాని మల్లేశం, పెద్దిశ్రీనివాస్, పోతు రాజమల్లు, వడ్లకొండ రాములు, జక్కని కైలాసం, మోర వెంకటేశంను ఎన్నుకున్నారు.

క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- ఆర్నకొండలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభిస్తున్